



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శనివారం 5 జూలై 2025 8 పేజీలు

### రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో

# ఎరువుల నిల్వలు

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- ఎరువుల గిడ్డంగి ఆకస్మికంగా తనిఖీ
- తహసీల్దార్,ఎంపీడీఓ కార్యాలయాల సందర్శన
- మొక్కల నిర్వహణలో నిర్లక్ష్యం వీడాలని అధికారులకు మందలింపు

**సూర్య మాక్లూర్**

జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్‌ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ (మిగతా 2లో)







### కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా

# దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య ఆనాడు సామాజిక స్పృహతో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని విసునూర్ దేశముఖ్‌ల అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరుడై తరువాత తెలంగాణాలో జరిగిన ఇతర ప్రజాస్వామిక ఉద్యమాలన్నిటికి ఆదర్శనంగా నిలిచారాని అని పేర్కొన్నారు. కురుమ సంఘ నాయకులు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య (మిగతా 2లో)






### గుండె డాక్టర్ లేదు

# రోగుల ఇబ్బందులు పట్టించుకోరు

- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పరిస్థితి




**సూర్య - మోపాల్**

జిల్లా ప్రజల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన నిజామాబాద్ జనరల్ హాస్పత్రిలో గుండె సంబంధిత వైద్యు డు లేకపోవడం రోగులను ఇబ్బందు లకు గురి చేస్తుంది. గత నెల రోజులుగా గుండె కు సంబంధిత వైద్యుడు లేక పోయిన అధికారులు చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి (మిగతా 2లో)

# భారీగా జిలేటెన్ స్టిక్స్ డిటో నేటర్ల స్వాధీనం

- నలుగురు వ్యక్తుల అరెస్ట్ - జిల్లా ఎస్పీ చైతన్య రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి** 2లో







# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో ఎరువుల నిల్వలు

**(మొదటి పేజి తరువాయి)**

చేశారు.గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు.ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన మదనపల్లి గ్రామ రైతు పి.ప్రభాకర్ ను కలెక్టర్ పలుకరించి,సరిపడా ఎరువుల అందుతున్నాయా అని ప్రశ్నించారు. తనకు 12 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, ప్రస్తుత ఖరీఫ్ లో సన్న రకం వరి ధాన్యం సాగు చేస్తున్నానని రైతు తెలిపారు.అవసరానికి సరిపడా పూర్తి స్థాయిలో ఎరువులు లభిస్తున్నాయని, ఎలాంటి కొరత లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా,రైతులు ఎవరు కూడా యూరియా సహా ఇతర ఎరువుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,పూర్తి స్థాయిలో స్టాక్ అందుబాటులో ఉందని, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబ ద్ధంగా వ్యవహరిస్తున్నామని,ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు. అంతకుముందు కలెక్టర్ మాక్లూర్ తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలను సందర్శించా రు. భూభారతి రెవెన్యూ



సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ,ఆన్లైన్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించి,తహసీల్దార్ శేఖర్ కు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, ఆమోదం తదితర అంశాల గురించి వాకబు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ జరిపించాలని, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ నర్సింహారెడ్డిని ఆదేశించారు. చిన్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 35 ఇళ్లను మంజూరు చేయగా, 16 మార్కింగ్ చేశామని, వాటిలో 4 బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు.మంజూరీ పొందిన లబ్ధిదారులందరూ ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందించాలని కలెక్టర్ సూచించారు.

కాగా,అమ్రాద్ తండా కాలువ గట్టు మీద వన మహోత్సవంలో భాగంగా గత సంవత్సరం నాటిన మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. మొక్కల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ వన మహోత్సవం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంటే, క్షేత్ర స్థాయిలో నిర్వహణను సరిగా పట్టించుకోకపోతే ఎలా అని సంబంధిత అధికారులను మందలించారు.నాటిన ప్రతి మొక్క బ్రతికేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు.కలెక్టర్ వెంబడి ఎంపీడీవో లక్ష్మారెడ్డి,తహసీల్దార్ శేఖర్,మండల వ్యవసాయాధికారి పద్మ,ఎంపీఓ శ్రీనివాస్,ఏపీవో ఓంకార్,తదితరులు పాల్గొన్నారు.

# గుండె డాక్టర్ లేడు - రోగుల ఇబ్బందులు పట్టించుకోరు

**(మొదటి పేజి తరువాయి)**

నిలువుటద్దంగా నిలిచింది. నిజామాబాద్ జిల్లా తో పాటు వివిధ ప్రాంతాల నుండి భారీగా ప్రతి రోజు వేల సంఖ్యలో జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పత్రికి వైద్యం కోసం వస్తుంటారు. ఇటీవల కాలంలో వయసు తో సంబంధం లేకుండా అనేక మందికి గుండె వ్యాది సమస్య వేదిస్తుంది. ధనికులు ప్రయివేట్ ఆసుపత్రికి వెళుతుంటే, నీరు పేదలు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకొని ఇక్కడికి వస్తుంటారు. తీరా ఇక్కడికి వచ్చాక గుండెకు సంబంధించిన వైద్యుడు లేకపోవడం తో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. తప్పనిసరి పరిస్థితిల్లో అప్పులు చేసుకొని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళలిసిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఇక్కడ పని చేసిన కార్డియాలాజిస్ట్ రవికుమార్ ను విధుల నుండి తొలగించారు. రవికుమార్ బాధ్యతలు స్వీకరించకముందు నెలల తరబడి కార్డియాలజిస్ట్ ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. ఆస్పత్రి సూపరిండెంట్ గా ఐదు నెలల క్రితం బాధ్యతలుశ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించి రవికుమార్ ను నియమించారు. ముచ్చటగా మూడు మసాలాకే రవికుమార్ ను విధుల నుండి తొలగించడం తో కొత్తవారిని నియమించకుండా అధికారులు నిర్లక్ష్య వైకిరిని అవలంబిస్తున్నారు. ఇటీ వల కాలంలో గుండె వ్యాదికి సంబంధించి అనేక మంది యువకులు మృత్యువాత పడుతున్న విషయం తెలిసిందే.పేదలకు మాత్రం జిల్లా ప్రభుత్వ జెనరల్ ఆసుపత్రిలో గుండె సంబంధిత వైద్యం అందని ద్రాక్షగా తయారైంది.జిల్లా కలెక్టర్ గా భాద్యతలు స్వీకరించిన వినయ్ కృష్ణ రెడ్డి జిల్లా ఆసుపత్రి పై దృష్టి సారించి కార్డియాలాజిస్ట్ వెంటనే నియామకానికి చొరవ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు

**(మొదటి పేజి తరువాయి)**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో తొలి అమరుడు అని తెలియ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషించదగినది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుర్మా సంగం జిల్లా అధ్యక్షులు మర్కంటి భూమయ్య,విద్యార్థి సంగం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, %ఖ్జూ% ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ , వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్,ప్రచార కార్యదర్శి రవి, స్వామి, గంగాధర్ ,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు. బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య ,సాప శివరములు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి,ఉప అధికారి చక్రధర్ , వసతి గృహ సంక్షేమ అధికారులు నరేష్, పవన్, రాజేశ్వర్, స్వప్న సునీత తదితరులు పాల్గొన్నారు.

## బోడ కాకరతో బోలెడన్ని లాభాలు

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ జిల్లా మార్కెట్ లోకి బోడకా కరకాయ తొందరగానే వచ్చే సాయి.ఈ సీజన్ లో బోడకాకర కాయకు మంచి డిమాండ్ ఉంటుంది. బోడకాకారను అగారక, అడవి కాకర అని కూడ పిలు స్తారు. నిజామా బాద్, మహారాష్ట్ర సరి హద్దుల్లో ప్రజలు మరాఠి మాట్లాడతారు. వారి భాషలో "కార్జులే" అని పిలుస్తారు. నిజామాబాద్ మార్కెట్లో బోడ కాకర కాయ ప్రస్తుతం కిలో రూ.300కు విక్రాయిస్తున్నారు.చాలా మంది ప్రజ లు బోడకాకర లో అత్యధిక పోషక విలువలు కలిగి ఉంటుందని ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ సీజన్ లో వచ్చే బోడకాకర కాయ కూర తినడానికి ఇష్టప డతారు. పకృతి సహజ సిద్దమైన పోసక విలువలు కలిగిన ఈ బోడ కాకర అడవి రకం (జంగ్లీ కారేలా) అడవులు మరియు వ్యవసాయ క్షేత్రాలలో, తోట కంచె వద్ద, చాలా అరుదుగా కనిపిస్తుంది. నిజామాబాద్ విక్లిబాజర్, గాంధీ చౌక్, కూరగాయ మార్కెట్, ఆర్ ఆర్ చౌరస్తా, ట్రైబల్స్ అడవిలో నుంచి చేకరించి విజయ్ రూరల్ ఇంజనీరింగ్ సమీపంలో గుట్ట వద్ద అమ్మతున్నారు. మహారాష్ట్ర (పాంద్రా కవర) లోని వ్యవసాయ కేత్రాల వద్ద, అడవులలో షేకరించి వ్యక్తుల నుండి కొనుగోలు చేసి నిజామాబాద్ మార్కెట్లో విక్రయిస్తారు. దిగుబడి మెరుగుపడినప్పుడు జులై, ఆగస్టు, లో ధరలు తగ్గుతాయి. అడవుల్లో, గ్రామాల్లో చేకరించితీసుక వచ్చిన వారి వద్ద కిలో 250, కి కొనుగోలు చేసి మార్కెట్లో రూ. 300, రోజు కిలో విక్రయిస్తున్నారు. రోజు కూలి రీత్యా మంచి లాభాలు వుంటాయి. ముఖ్యంగా అధిక రక్త పోటు, డేయోబేటిస్, వోబ్స్ ట్రై మరియు ఇతర కండి ట్రైసిలతో బాధ పడుతున్న రోగులు బోడకాకర కాయ కూర తింటే ఆరోగ్యం బాగుపడుతుందని, జిర్ణ క్రియ మెరుగుప డుతుందని, రుచి చాలా బాగుంటు ఒదని, అతి ఇష్టంగా తింటారు.చికెన్, మటన్ కన్న ఎక్కువ రుచి, పోషకాలు ఉన్న బోడకాకర అందరు ఈ సీజన్లో ఇష్టంగా తింటారు.

# భారీగా జిలేటెన్ స్టిక్స్ డిటో నేటర్ల స్వాధీనం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం స్థానిక ఫ్రొఫైల్స్ పాఠశాల వెనుకాల కేపిఆర్ కాలనీలలో ఓపెన్ ప్లాట్ లో బండరాలను తొలగించడానికి ముగ్గురు వ్యక్తులు జిలెటిన్ స్టిక్స్ డిటోనేటర్,, కార్డెక్స్ వైర్ల ను ఉపయోగించి బండరాలను తొలగించడానికి ప్రయత్నం చేస్తుండగా పోలీసులు వారిని పట్టుకోవడం జరిగిందని ఎఎస్పీ చైతన్య రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రోజున నమ్మదగిన సమాచారం ఏమనగా Frobels స్కూల్ వెనకాల KPRకాలనీ నందు గల ఒక ఓపెన్ ప్లాట్ లో గల బండరాళ్ళను తొలగించడానికి ముగ్గురు వ్యక్తులు జలటన్ స్టిక్స్, డిటోనేటర్ మరియు కార్డెక్స్ వైర్లను ఉపయోగించి, అట్టి బండరాళ్ళను బ్లాస్టింగ్ చేస్తున్నారని సమాచారం రాగా వెంటనే జిల్లా SP ఆదేశానుసారంగా ASP కామారెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి వారి సిబ్బందితో కలిసి %ఖ్రా=% కాలనీ కి వెళ్లినారు. ముగ్గురు వ్యక్తులు శ్రీధర్ అనే వ్యక్తి ఓపెన్ ప్లాట్ లో ఉన్న బండరాళ్ళను తొలగించడానికి బండరాళ్ళకు డ్రిల్లింగ్ చేసి అందులో జలటన్ స్టిక్స్ అమర్చి దానికి అనుసంధానంగా జలటిన్ స్టిక్స్, డీటోనేటర్ వైర్, కార్డెక్స్ వైరు సహాయంతో బ్యాటరీ ద్వారా పేల్చడానికి సిద్ధంగా ఉంచినారు. అట్టి ముగ్గురు వ్యక్తులను పట్టుకొని విచారించగా వారు ప్లాట్లో ఉన్న బండరాళ్లను జలటిన్ స్టిక్స్, డిటోనేటర్, కార్డేక్స్ వైరు ఉపయోగించి పగలగొట్టడానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా అట్టి ప్లాటు ఇండ్ల మధ్యలో ఉందని తెలిసి పక్కనే ఫ్రొబెల్స్ స్కూల్ పిల్లలు, చుట్టుపక్కల నివాస గృహాలలోని ప్రజల ప్రాణాలకు హాని, ఆస్తి నష్టం జరగవచ్చని తెలిసి కూడా బండరాళ్ళను పేల్చేయడానికి ప్రయత్నించినారు. అందుకు గాను అట్టి ప్లాట్ యజమాని అయిన శ్రీధర్ దగ్గర 50,000/-రూ.లకు మాట్లాడుకుని 5000/- రూ.లు అడ్వాన్సుగా తీసుకున్నారు. వారు వాడిన జలటిన్ స్టిక్స్, డిటోనేటర్, కార్డేక్స్ వైరు లింగాపూర్ గ్రామ శివారులోని లోని శ్రీవారి ఎకో టౌన్షిప్ ( విబుస్ ఎలైట్ టౌన్షిప్ ) వెంచర్ దగ్గర నుండి తెచ్చారు. తదుపరి విచారణలో శ్రీవారి ఎకో టౌన్షిప్ విబుస్ ఎలైట్ టౌన్షిప్ వెంచర్లోని రాళ్ళను తొలగించడానికి శంకర్, స్వామిల ద్వారా ఈ పేలుడు పదార్థాలు తెప్పించి వెంచర్లోని రేకుల షెడ్డులో అధిక మొత్తంలో జలటిన్ స్టిక్స్, డిటోనేటర్, కార్డేక్స్ వైరు ఉంచినారు. సిఐ నరహరి సిబ్బందితో లింగాపూర్ గ్రామ శివారులోని శ్రీవారి ఎకో టౌన్షిప్ విబుస్ ఎలైట్ టౌన్షిప్ వెంచర్ లోని రేకుల షెడ్డులో ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, అక్రమంగా నిల్వ ఉంచిన జలటన్ స్టిక్స్, డిటోనేటర్, కార్డెక్స్ వైర్లు ఉండగా స్వాధీనం చేసుకున్నారు. జలటన్ స్టిక్స్- 1564,.డిటోనేటర్స్-41,.కార్డెక్స్ వైర్లు బండల్స్ -16(




సుమారు 4300 మీటర్లు ) ఒక బ్యాటరీ, 5. ఒక చెక్ మీటర్ 6. రెండు బజాజ్ ప్లాటిన మోటార్ సైకిళ్ళు 7. నాలుగు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నరూ. నిందితులు నల్గొండ జిల్లాకు చెందిన వారు కాగా వడ్డెర కులానికి చెందిన బొంతు సంపత్, బొంత లక్ష్మీనారాయణ స్థానికంగా అశోక్ నగర్ కాలనీలో ప్రస్తుత నివాసం ఉంటున్నారు అంతే కాకుండా బొంత రాజు మెడికల్ కాలేజీ రోడ్డులోని దేవుని పల్లి లో నివాసం ఉంటున్నాడు చింతల శ్రీధర్ పంచముఖి హనుమాన్ కాలనీ చెందిన వాడు కాగా నలుగురిని అరెస్టు చేసి నట్లు ఆమె తెలిపారు. విషయంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కామారెడ్డి పట్టణ సీఐ నరహరి ఎస్ ఎస్ శ్రీరామ్ పోలీసులు నరేష్ రవి విశ్వనాథ్ అనిల్ వినయ్ సంపత్ నర్సారెడ్డి లకు అభినందించారు .ముందస్తు పర్మిషన్ లేకుండా ఎవరు కూడా ప్రజల ప్రాణాలతో హాని కలిగించే లేదా ఆస్తులకు నష్టం కలిగించే పేలుడు పదార్థాలను కలిగి ఉండాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.ఇలాంటి పేలుడు పదార్థాలు రవాణా చేసిన నిల్వచేసిన కలిగి ఉన్న నేరంగా పర్యటించబడునని అట్టివారిని చట్టరీత్యాలు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నా రు. ఇట్టి కేసులో చాకచక్యముగా వ్యవహరించి పెద్దమొత్తములో జలటన్ స్టిక్స్, డిటోనేటర్ మరియు కార్డెక్స్ వైర్లు గుర్తించి స్వాధీనం చేసుకొనుటలో , నిందితులను గుర్తించి అందులోని (4) గురిని అరెస్ట్ చేయుటలో కీలకముగా వ్యవహరించిన కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్, %ూ×% శ్రీరామ్, కానిస్టేబుల్స్ నరేష్, రవి, విశ్వనాథ్, అనిల్, వినయ్, సంపత్, నర్సారెడ్డి లకు జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర, అభినందించడం జరిగింది. ముందస్తు పర్మిషన్లు లేకుండా ఎవరుకూడ ప్రజల ప్రాణాలకు హాని కలిగించే లేదా ఆస్తులకు నష్టం చేకూర్చే పేలుడు పదార్థాలను కలిగి ఉండరాదని ఈ సంధర్బంగా కామారెడ్డి ప్రజలకు జిల్లా ఎస్పి శ్రీ రాజేష్ చంద్ర తెలియజేశారు. ఇలాంటి పేలుడు పదార్థాలు రవాణా చేసిన, నిల్వ చేసిన, కలిగి ఉన్న నేరముగా పరిగణించబడును అని తెలిపారు.

# వరద నీటి కాల్వకు మోక్షం

**సూర్య మోర్తాడ్**

గత కొన్నేళ్లుగా వరద నీటి కాలువలో పూడికతీత పనులు చేపట్టక పోవడం వల్ల, వర్షాకాలంలో కాలువ ద్వారా వచ్చే నీటి ప్రవాహం తో వరి పంట మునిగిపోతున్నదని, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించారు. పనులు వేగవంతం చేసి కాలువలో పేరుకుపోయిన మట్టిని తొలగించి ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని బాల్కొండ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగ ప్రసాద్, జిల్లా జనరల్ సెక్రెటరీ గిర్మాజి గోపి, పట్టణ అధ్యక్షులు పుప్పాల అశోక్ కు బాధ్యత లను ఇచ్చారు. వెంటనే సంబంధిత అధికారు లతో కలిసి కాలువ వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలువ పరిశీలించిన అనంతరం మానాల మోహన్ రెడ్డి కి పరిస్థితిని వివరించారు. వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ప్రాంత రైతులకు మోక్షం లభించినట్లు అయింది. మోర్తాడ్ మండల పరిధి గాండ్లపేట్ గ్రామ శివారులో గల వరద కాలువ క్రింది భాగంలో ప్రవహించే ఈ కాలువ నీటి పైనే రైతులు ఆధారపడి వరి పంటలు పండి స్తుంటారు. కానీ ఈ కాలువలో పేరుకుపోయిన మట్టి వల్ల కాలువ పరిసర ప్రాంతాల్లో వేసిన పంటలు వర్షాకాలంలో మునిగిపోతుంటాయి. ప్రతి సంవత్సరం రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. నీటి ప్రవాహం కాలువలో అధికమైన పుడు వరి పంట నీటిలో మునగడంతో రైతులు పంటను కోల్పోతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే తప్ప పరిస్థితి అర్థం కాదని, రైతులు మానాల మోహన్ రెడ్డి దృష్టికి తేవడం జరిగిందని రైతులు



తెలిపారు. రైతులు విన్నవించగానే స్పందించి కాలువలో పేరుకుపోయిన పూడికను నాలుగు రోజుల్లో పనులు ప్రారంభించబోతున్నందుకు రైతులు మానాల మోహన్ రెడ్డికి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కృతజ్ఞతలు తెలియజేశారు. కొన్నేళ్లుగా పరిష్కారం కాని సమస్యను పరిష్కరి ంచడానికి కృషి చేయబోతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని రైతులు తెలిపారు. కాలువ పరిశీలన కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ భూమారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు తోపార నీరజ్, గాండ్లపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిరాం, అశోక్, సంజీవ్, రాజేంద్రప్రసాద్, యువజన నాయకుడు ఆకుల ప్రభు కుమార్, గుర్రం అశోక్, మూసాల నవీన్, గజేందర్, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## - బోధన్ సబ్ కలెక్టర్

**సూర్య రెంజల్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పను లను లబ్దిదారులు మరింత వేగ వంతంగా చేపట్టాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచిం చారు. మండల లోని తాడిబిలోలీ గ్రామంలో నిర్మాణం చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరియు పంచాయతీ కార్యాలయంలో రికార్డులను సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సు మారు 42 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయ డం జరిగిందని, దానిలో సుమారు 17 మంది లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, లబ్ధిదారులకు మొదటి విడతలో లక్ష రూపాయల వరకు ఇవ్వటం జరుగుతుందని సబ్ కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో పూర్తి స్థాయిలో ఇండ్లను నిర్మాణం చేసుకోవాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, లబ్ధిదారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సమస్యలు తెలుసుకోవడానికి పరిష్కార వేదిక

**సూర్యభీమ్‌గల్**

విద్యుత్ వినియోగదారుల సమస్యలు తెలుసు కోవడానికి ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర మలు నిర్వహిస్తున్నామని సి.జి.ఆర్.ఎఫ్ చైర్మన్ ఎరుకల నారాయణ అన్నారు.భీమ్‌గల్ సబ్ డివిజన్ పరిధిలో పట్టణంలోని విద్యుత్ ఉపకే ంద్రంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ టి.జి.ఎన్.పి. డి.సి.ఎల్ పరిధిలో గల నిజామాబాద్, ఆదిలా బాద్, కామారెడ్డి, నిర్మల్, మంచిర్యాల, కె.బి. ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్లా మరియు జగిత్యాల జిల్లాల పరిధిలోని హెచ్.టి. మరియు ఎల్.టి. వినియోగదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరి ంచడానికి విద్యుత్ ఫోరం (సి.జి.ఆర్. ఎఫ్-II)



నిజామాబాద్లో సంస్థ ఉందని ఆయన అన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి సేవాలో పం ఉన్న ఫోరమునకు ఫిర్యాదు చేయవ చ్చని. మీ ఫిర్యాదు ను వ్రాత పూర్వకముగా, సర్వీసు కనెక్షన్ నెంబర్ మరియు మీ యొక్క పూర్తి చిరునామాతో పోస్టు ద్వారా గాని, మెయిల్ ద్వారా గాని, వ్యక్తిగతంగా గాని, చరవాణి1912 ద్వారా కు , ఆఫీసునకు పంపినచో సమస్య పరిష్కరిస్తామన్నారు. ఫోరం సభ్యులు వినియోగ దారుల వద్దకే వచ్చి సమస్యల పరిష్కారానికి కావలసిన వివరములు సేకరిస్తామని తెలిపారు. మండలంలో నాలుగురు వినియోగదారులు సమస్యలు తెలిపారని వారి ముందే అధికారులతో మాట్లాడి వారం రోజుల్లో సమస్య పరిష్కరిం చాలని, లేని యెడల వినియో గదారుడి కి అధికారిచే మూల్యం చెల్లించేలా ఆదేశిస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో వినియోగ దారుల సేవా టెక్నికల్ మెంబర్ రామకృష్ణ, మెంబర్ అఫ్ ఫైనాన్స్ కిషన్, ఆర్మూర్ డి.ఈఈ రాజేశ్వర్, ఎడిఈ వినోద్, ఏఈ లు సత్యప్రసాద్, గవస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సమ్మేళనానికి తరలిన నాయకులు



**సూర్య- బిక్కనూర్**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన గ్రా మస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకుల సమ్మేళనానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి భీమ్ రెడ్డి ల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనుల ను వివరిస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకోవాల్సిన అంశాలపై, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ సమ్మేళనాన్ని నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సమ్మేళనానికి దారి న వారిలో పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ నయీమ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, ప్రజాళిక సంఘ అధ్యక్షుడు బైండ్ల దశరథం, మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తరలి వెళ్లారు

# వానకాలం పంటలకు సరిపడా యూరియా సరఫరా చేస్తాం

**సూర్య బాల్కొండ**



రైతులకు వానకాలం పంటలకు సాగు సరిపడా యూరియా సరఫరా చేస్తు న్నామని వ్యవసాయ అధికారి బి. లావణ్య తెలిపినారు బాల్కొండ మండలంలో వరి మరియు మొక్కజొన్న ప్రధాన పంట లుగా ఉన్నాయి ప్రస్తుతం మొక్కజొన్న పంటకి మొదటి దప యూరియ అవ సరంకు సరిపడా యూరియా తీసు కోవలెను కానీ రైతులు సీజన్ మొత్తానికి సరిపడా యూరియా ఒకేసారి కొనుగోలు చేయడం వలన యూరియా కృత్రి మ కొరత ఏర్పడే అవకాశం ఉంటుంది ఎందుకంటే యూరియా సరఫరా పంట దశని బట్టి విడతల వారీగా ఉంటుంది ఒకే నెలలో మొత్తం పంట సీ జన్ కు సరిపడా యూరి యాను అందించలేము. ఇప్పటి వరకు బాల్కొండ మండలానికి మొత్తం 620 మెట్రిక్ టన్నుల యూ రియా ను రైతులకు పిఎసి ఎస్ మరియు ప్రైవే ట్ డీలర్స్ ద్వారా సరఫరా చేయడం జరిగింది. ప్రస్తుతం యూరియా సం చులకు ప్రత్యామ్నాయంగా నానో యూ రియా మార్కెట్లో అందుబాటులో ఉంది. ఒక అర లీటరు నా నో యూరియా ఒక ఎకరానికి సరిపోతుంది. ఒక యూరియా బస్తా ధర 267 రూపాయలు ఉండగా అర లీటరు నాలో యూరియా 225 రూపాయ లు ఉంటుంది. నానో యూరి యా పంటల దిగుబడిని పెంచుతుంది పర్య వరానికి సురక్షితమై నది ఇది వాడకం వలన పంటల దిగుబడి శాతం పెరుగు తుంది అని తెలిపారు

# రాజంపేట ఎస్సై పుష్పరాజ్‌కు ఘన వీడ్కోలు


**సూర్య రాజంపేట**



రాజంపేట మండల ఎస్సైగా సేవలం దించిన పుష్పరాజ్ ఇటీవల బదిలీ అవుతూ సదాశివ నగర్ ఎస్సైగా నియ మితులయ్యా రు. ఈ సందర్భంగా శుక్రవారం రాజంపేట పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పోలీస్ సిబ్బంది, సహచరుల ఆధ్వ ర్యంలో ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేయబ డింది. పుష్పరా జ్ సేవల్ని ప్రశం సిస్తూ ప లువురు అధి కారులు ఆయన కృషిని కొనియాడారు. ప్రజలతో సాన్నిహిత ంగా ఉండే విధంగా ఆయన విధులు నిర్వహిం చినట్లు సహోద్యోగులు తె లిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ సామాజిక న్యాయ సమర భేరి సభకు తరలి వెళ్లిన నాయకులు

**సూర్య రెంజల్**




రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తలపెట్టినటువంటి" కాంగ్రెస్ సామాజిక న్యాయ సమ రభేరి" సభకు తరలి వెళ్ళినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని ఆయా గ్రామా ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో తలపెట్టినటువంటి సమరభేరి సభకు భారీగా తరలి వెళ్లారు. సామాజిక న్యాయ సమరభేరిలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తోపాటు రాష్ట్రం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రతినిధులు పాల్గొనారు. రాబో యే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో చేపట్టాలని ఆదే శాలను కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేసినట్లు వారు తెలిపారు. తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ బోధన్ యూత్ అధ్యక్షులు కార్తిక్ యాదవ్, మాజీ సర్పంచులు జావీద్దోద్దీన్, సురేందర్ గౌడ్, గణేష్ నాయక్, ఏఎంసి మాజీ ఉపాధ్యక్షుడు ధనుంజయ్, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, గంగా కృష్ణ,ఒడ్డెక్క మోహన్, బాబు నాయక్, వినోద్, నరసయ్య, పురుకాన్, అవేజ్, సిరాజ్, ఉబేద్, సద్దాం, గంగారం, రాకేష్, సాయిలు, రామ్ చంద ర్, విజయ్, సాయిలు, అనిల్, సాయ గౌడ్, హనుమాన్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రామేశ్వర్ పల్లెలో సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు




**సూర్య- బిక్కనూర్**

మండలంలోని రామేశ్వర్ పల్లి లో శుక్రవారం మండల వైద్యురాలు హిమ మా ఆధ్వర్యంలో స్థానిక రెడ్డి కళ్యాణ మండపంలో సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్, టిబి ముక్త్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా ప్రతి గ్రామంలో సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, ఇందులో భాగంగా హెచ్ బి, బిపి, మధుమేహం, హెచ్‌ఐవి రాపిడ్ టెస్టులను నిర్వహిస్తున్నట్లు చెప్పా రు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామంలోని పలువురి రక్త నమూనా లను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు తరలించారు. ఈ కార్యక్రమ లో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది, గ్రామ అఖిల పక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చెయ్యండి

## - వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

**సూర్య బాల్కొండ**

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టీయూసిఎల్ ఆధ్వర్యంలో బస్సాపూర్ (కిసాన్ నగర్) సీజె బీడీ కంపెనీలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసిఎల్ ) రాష్ట్ర కార్యదర్శి ఎం ముత్తెన్న మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్నటువంటి 44 చట్టాలను మోడీ ప్రభుత్వం 15 చట్టాలను తీసివేసి 26 చట్టాలను నాలుగు కోడ్స్ గా తీసుకువచ్చి కార్మికులను కట్టు




బానిసలుగా చేస్తున్నటువంటి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు అదేవిధంగా కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26000 అమలు చేయాలని కోరారు సంఘటిత అసంఘటిత కార్మికులకు నెలకు కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని ఎన్ పి ఎస్,యూ పి ఎస్ ను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరణ ఆపాలని వారు డిమాండ్ చేశారు ఉపాధి హామీ కూలీలకు 600 కూలి చెల్లించాలని సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని వారు కోరారు కాబట్టి ఈ సమ్మెను విజయవంతం చేయడం కోసం కార్మికులు కర్షకులు మేధావులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎండీ నజీర్ , తూర్పాటి శ్రీనివాస్ నిమ్మల నిఖిల్ రాజేశ్వర్ శ్రీనివాస్ ఫయాజ్ గౌరీ శంకర్ ప్రకాష్ రాజ్ కుమార్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్ చేస్తే షి టీం కు సమాచారం ఇవ్వండి

**సూర్య బాల్కొండ**



ఇవ్ టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాల నీ ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజన్ షీ టీం కానిస్టేబుళ్లు, విగ్నేష్, సుమతి అన్నారు. బాల్కొండ పట్టణంలోని మదర్ తెరిసా పాఠశాలలో క్రైమ్ గురించి విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు, ఉద్యోగినిలు, మహిళలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు. షీ టీం నెంబర్ 8712659795 కు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా షీ టీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని మహిళలకు వివరించారు. అనంతరం కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి సార్, కరెస్పాండెంట్ రామలక్ష్మి మేడమ్ గారు,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి సందర్భంగా కామారెడ్డి పోలీస్ కార్యాలయంలో పోలీసుల ఘన నివాళి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు కార్యాలయంలో మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు తమిళనాడు మాజీ గవర్నర్ శ్రీ కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ కే నరసింహారెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య పరిపాలన పట్ల చూపిన శ్రద్ధ, పని పట్ల నిబద్ధత, ఆయన వ్యక్తిత్వానికి మారుపేరులుగా నిలిచినవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించడంతో పాటు, ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనతను సాధించారు. మాజీ ముఖ్యమంత్రిరోశయ్య సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, తన దేశసేవ, పరిపాలనా ప్రతిభ, నిష్కళంక రాజకీయ జీవితం ద్వారా ప్రజల మన్ననలు పొందారు. రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు నిలయంగా నిలిచారు. ఆయన సేవా తత్వం, ప్రజల పట్లకలిగిన కట్టుబాటు ప్రతి ప్రభుత్వాధికారికి ప్రేరణగా నిలుస్తుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తన పదవికి రాజీనామా చేసిన అనంతరం తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌గా కూడా శ్రీ రోశయ్య గారు విశిష్ట సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు తో పాటు సిఐలు ఎస్సైలు ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద మున్సిపల్ కమిషనర్ కి మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీస్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




బిచ్కుంద మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిష నర్ కి బిచ్కుంద టౌన్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తమ న్యాయ మైన డిమాండ్ల పరిష్కారానికై జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బిచ్కుంద మున్సిపల్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటున్నామని సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో కమిషనర్ కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు. సురేష్ గొండ పాల్గొని మాట్లాడుతూ. మున్సిపల్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పిం చాలని. పిఎఫ్. ఈఎస్ఐ. సౌకర్యం కల్పించి కనీస వేతనం. 26వేల రూపా యలు ఇవ్వాలని. ప్రతి నెల ఐదవ తేదీలోపు వేతనాలు చెల్లించాలని. కార్మి కుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఈ సందర్భంగా సురేష్ గొండ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. బిచ్కుంద మున్సిపల్ కార్మికుల సంఘం. అధ్యక్షులు. భూమయ్య. ప్రధాన కార్యదర్శి. రాజు. కార్మికులు. సాయిలు. సాయిరాం. తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు గారికి ఘనంగా నివాళి

**సూర్య ఇందూర్**



అల్లూరి సీతారామ రాజు గారి జయంతిని పురస్కరించుకొని న్యాయవాది పరిషత్ ఆధ్వర్య ంలో నగరంలోని కోటగల్లి లో గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మో హన్ గౌడ్ గారు మాట్లాడుతూ మన్యం వీరుడు, పోరాట యోధుడు స్వతం త్ర సంగ్రామంలో గ్రామంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన్నటు వంటి వ్యక్తి,అనేక మందిని యుద్ధంలో నడిపించిన్నటువంటి వ్యక్తి. గెరిల్లా పోరాట మార్గాన్ని ఎంచుకొని దెబ్బకు దెబ్బ అనే విధంగా ఆయుధాలను సమకూర్చి స్వతంత్ర పోరాటంలో విరోచితం గా పోరాడి అసలు బాసిన మహోన్నత మైన వ్యక్తి అల్లూరి అని తాను చివరిగా చనిపోయే ముందు వందేమాతరం అని నినదించి ప్రాణాలు విడిచిపెట్టిన పోరాటయోధుడని తెలిపారు వారి ఆశయాలను సాధించే దిశగా మనమందరం ముందుకు వెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, పిల్లి శ్రీకాంత్, సుదర్శన్ రావు, అంజలి, రాజు, పద్మావతి, పాల్గొన్నారు

## షి టీమ్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు




**సూర్య ఇందూర్**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కేంద్రంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మోపాల ఎస్ఐ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంసి స్కూల్, ఓ ప్రైవేట్ పాఠశాలలు షీ టీం విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్త న లేదా ఎవరైనా వేధించు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లు కానీ అది చేయాలని కోరారు. ఆటో డ్రైవర్ ప్రయాణం చేసిన తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మైనర్ బాలులకు వాహనాలు ఇవ్వకూడదు. ఇచ్చినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సైబర్ నేరగాళ్లు మీ అకౌంట్లో డబ్బులు హెూల్ అయ్యాయని ఓటిపి నంబర్ చెప్పాలని. ఎవరైనా ఓటిపి నంబర్ అడుగుతే ఎవరు నెంబర్ కి కాల్ చేయాలని ఆయన కోరారు. చిన్నపిల్లలు డ్రగ్స్ తీసుకోకూడదు. ఎవరైనా మీ ప్రాంతంలో డ్రగ్స్ తీసుకున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. సిగరెట్, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అనుమతులు ఎవరై నా పరిసర ప్రాంతాల్లో జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. స్రవంతి రేఖ రాణి శ్రీకాం త్ షీ టీం,పవన్ కుమార్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సురేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ రజిత,ఫౌండేషన్ మహేష్, సంచు కుమార్ నిహారిక, అమూల్, శ్రీనివాస్ పవన్ స్వరూప, రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేసిన ఎంఈఓ.

**సూర్య -బాన్సువాడ రూరల్**




పట్టణంలోని వీక్లీ మార్కెట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య టెక్నో పాఠశాలను మండల విద్యాధికారి నాగేశ్వర రావు శుక్రవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు విద్యాశాఖ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశా లను మూసి వేసినట్లు తెలిపారు. తదుపరి అనుమతులు వచ్చే వరకు పాఠశాలలో తరగతులు నిర్వహించవద్దని పాఠశాల యాజమాన్యానికి ఆదేశించారు. విద్యాశాఖ అనుమతులు వచ్చేవరకు తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించవద్దని సూచించారు.

## కాంగ్రెస్ సమ్మేళనంలో పాల్గొన్న నాయకులు

**సూర్య బీబీపేట్**



మండలంలోని మాందాపూర్ గ్రామానికీ చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరబాద్ లో ఏర్పాటు చేసిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సమ్మేళనంకు ముఖ్య అతిథిగా వచ్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కార్యకర్తల సమ్మేళనంకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఇలియాస్ నేతృత్వంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్, మోహన్ రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దయానంద్ గౌడ్, బొంద శివ, శ్యామ్ లాల్,రమేష్,సత్యం పాల్గొన్నారు.

## వేల్పూర్ దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతిని నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని మలుపు తిప్పిన యోధుడు దొడ్డి కొమురయ్య అని అన్నా రు. తెలంగాణ వేగుచుక్క దొడ్డు కొమురయ్య మరణం రైతుల సాయుధ పోరాటానికే అంకితం అయి ంది. పెత్తందారి వ్యవస్థను విమర్శిం చడం, ధిక్కరించడం, దున్నేవానికే భూమి, అక్రమ పనుల రద్దు, కమ్యూని స్టు నినాదాలతో ప్రేరేపితం చేసినా డు దొడ్డి కొమురయ్య. వెట్టి చాకిరి రకరకాల పన్నులు, వడ్డీ వ్యాపారుల దోపిడీ వాటికి వ్యతిరేకంగా ఆనాటి కాలంలోనే సంఘటితం చేసిన ఘనత కొమురయ్యది అని అన్నారు.

# చలో హైదరాబాద్ కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండలానికి చెందిన సీనియర్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం శుక్రవారం ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్నందున బయలుదేరారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక కార్యక్రమంలో జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్ నినాదంతో జరుగుతోంది. సభకు ముఖ్య అతిథిగా అఖిల



భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారు.కాంగ్రెస్ రాజ్యాంగంపై అవగాహన కల్పించడం అని తెలిపారు. బాపూ, అంబేద్కర్ ఆశయాల ప్రకారం.. సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాలన్నారు. గ్రామ స్థాయి నాయకత్వాన్ని శక్తివంతం చేయడం, కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నింపడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం గ్రామాల మధ్య ఐక్యతను చాటిచెప్పే మైలురాయిగా నిలవనుంది తెలిపారు. జై కాంగ్రెస్ , జై రాజ్యాంగం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, వివిధ గ్రామాలకు చెందిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఒక వ్యక్తి కాదు,భగవత్ స్వరూపం

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్**



**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద వర్ధంతి నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు భారతదేశ గొప్పతనాన్ని భారతీయుల సంస్కృతిని హిందూ ధర్మాన్ని తెలియ చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు.ఆయన స్ఫూర్తి,దేశం పట్ల ఉన్న ప్రేమ ఈరోజు వరకు కూడా యువత లోపల నరనరాన వెలుగుతు న్నదని పేర్కొన్నారు.అనంతరం అసెంబ్లీ కన్వీనర్ లింగారావు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఒక వ్యక్తి కాదని ఆయన భగవత్ స్వరూపం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు జాక్సనీ దత్తు రాములు,జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచంద్ర చారి,మాజీ మండల ప్రధాన కార్యదర్శి శివన్న గారి నవీన్ కుమార్, మండల కోశాధికారి చేపూరి వంశీ కృష్ణ,బూత్ అధ్యక్షులు భీమయ్య, కార్యకర్తలు రాజారామ్ కిరణ్ కుమార్,నర్సింలు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానను ప్రారంభించిన వైద్యాధికారి

**సూర్య, బోధన్ రూరల్**



బోధన్ మండలం పెంటా ఖుర్దు గ్రామంలో శుక్రవారం పల్లె దవాఖా నను ప్రారంభిం చారు.ఈ కార్యక్ర మం చిట్టెపు రెడ్డి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ సాయి పటేల్ మరియు వైద్య సిబ్బంది ఆధ్వర్యం లో గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు వీరన్న పటేల్,శ్రీ నివాస్ రావు మరియు పిఏసీఎస్ చైర్మన్ అమర్నాథ్ బాబు సమక్షంలో నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైద్య ప్రత్యేక అధికారి రాజ్ కుమార్ చేతుల మీదుగా పల్లె దవాఖానను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు వైద్య సదుపాయా లను చేరువ చేయడం సంతోషదాయకమన్నారు.ఇందుకు సహాయ సహకా రాలు అందించిన గ్రామ పెద్దలను అభినందించారు. వైద్యము మరియు విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చిన రోజున రాష్ట్రము సుభిక్షంగా ఉంటుం దని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్ పటేల్,మజీ ఉపసర్పంచ్ షేక్ ఖురాన్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, డైరెక్టర్ జయరాం,ఇంచార్జ్ డాక్టర్ శేఖర్,వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాల లో పార్ట్ టైం ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రిన్సిపల్ తోట గాంధీ**

**ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పిజిటి గణితశాస్త్రం బోధించేందుకు అర్హులైన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాలఅండ్ కళాశాల ప్రిన్సిపాల్ తోట గాంధీ శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. 9వ తరగతి నుండి 12వ తరగతి బోధించడానికి ఎమ్మెస్సీమ్యాథ్స్, బిఈడి పూర్తయిన వారు అర్హులని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు సోమవా రండదయం 10 గంటలకు నిర్వహించే డెమో క్లాసులకు హాజరుకావాలని ఆయన తెలిపారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

**సూర్య -బాన్సువాడ రూరల్**



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని డివిజన్ కుర్మ కుల సంఘం నాయకులు శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కోసం పోరాడిన గొప్ప యోధులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుర్మ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ గడ్డ పర్వగొండ, డివిజన్ అధ్యక్షుడు గంగుల గంగారం, జిల్లా యువజన సంఘం ఇంచార్జ్ రమేష్, నర్సుగొండ, బీరుగొండ, విట్టల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ చైర్మన్ గా ఉత్తునూర్ సింగిల్ విండో

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ఉత్తునూరు సింగిల్ విండోలో దీర్ఘ కాలిక రుణాలు వసులల్లో మెరుగైన ప్రతిభ కనబరిచినందుకు ఉమ్మడి నిజామాబాదు జిల్లాలో అవార్డు రావడంతో చైర్మన్ ను టిఆర్ఎస్ నాయకులు సన్మానించారు. మారుమూల గిరిజన ప్రాంతమైన ఈ సొసైటీలో దీర్ఘకాలిక రుణాలు వసూలు చేయడం సింగిల్ విండోను లాభాల బాటలోకి తెచ్చిన సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అవార్డు ఇవ్వనున్నట్లు గురువారం సమాచారం ఇచ్చారు. ఈ విషయాన్ని రైతుల ద్వారా తెలుసుకున్న సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వర రావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్ ప్రభాకర్ రావు ను శుక్రవారం సన్మానించారు. అంతేకాకుండా కార్యదర్శికి వారి సిబ్బందికి పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా సింగిల్ విండోను లాభాల బాటలో నడిపిస్తూ మరింత మంది రైతులకు మేలు చేయాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో వజ్జే పల్లి మల్లయ్య సదాశినగర్ మండల టిఆర్ఎస్ మాజీ కార్యదర్శి నర్సారెడ్డి మూడే గమ్ మాజీ సర్పంచ్ బాలకృష్ణ విట్టల్ రావు తుక్కోజువాడి గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు ఉత్తనూర్ వినోద్ రాజేందర్ పందరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సభకు తరలి వెళ్ళిన నిజాంబాద్ రూరల్ కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా హైదరా బాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి నిజాంబాద్ రూరల్ నియోజకవర్గం అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే హాజరవుతున్న సందర్భంగా నిజాంబాద్ రూరల్ నియోజవర్గం ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి మండలం నుండి సుమారు 2000 మంది సభకు వెళ్ళినారు. సభకు వెళ్ళిన వారిలో వివిధ మండలాల అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్ స్థాయి సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, భారీ సంఖ్య లో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు వెళ్ళినారు.


## మొక్కలు నాటే విధానంపై అవగాహన కార్యక్రమం

**సూర్య రెంజల్**



వర్షాకాలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మొక్కలు నాటే విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కుతుబోద్దీన్ తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని పల్లె ప్రకృతి వనంలో ఉపాధి హామీ మరియు మండల పంచాయతీ కార్యదర్శులకు మొక్కలు నాటే కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మొక్కలను నాటే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను, మొక్కల యొక్క సంరక్షణకు చేపట్టే వాటిపై అవగాహన కల్పించి, క్షేత్రస్థాయిలో మొక్కలను నాటారు. వన మహోత్సవంలో భాగంగా గ్రామాలలో మొక్కలను నాటే ప్రక్రియకు పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండేందుకై ప్రభుత్వం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రఫీ హైమద్, ఏపీఓ రమణ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, క్షేత్ర సహాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనానికి తరలి వెళ్లిన నాయకులు



**సూర్య నిజాంసాగర్**

హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనానికి జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. కార్లు, తుఫాన్లు, ఇతర వాహనాల్లో శుక్రవారం ఉదయం తరలి వెళ్లారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భారీగా తరలి వెళ్లారు.జై కాంగ్రెస్ నినాదాలు చేస్తూ వెళ్లారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఈ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

## కాంగ్రెస్ సభకు బయలుదేరిన నాయకులు

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల బహిరంగ సమావేశానికి బయలుదే రారు. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికా ర్జున్ కార్గే హాజరై ప్రసంగించనున్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయడానికి మండల కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. బయలుదేరిన వారిలో మండల టౌన్ ప్రెసిడెంట్ నేతికుంట భగవాన్, మండల మహిళా అధ్యక్షురాలు సుజాత, మైనార్టీ అధ్యక్షుడు మూస, మేకల గంగాధర్, గోపాల్, వసంత్, సత్యం, కల్లెద గంగాధర్ తదితరులు బయలుదేరారు.

## బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోండి

**సూర్య - బాన్సువాడ /నసురుల్లాబాద్**



నసురుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని, అక్రమ మద్యంపై చర్యలు చేపట్టాలని మీర్జాపూర్ గ్రామానికి చెందిన సబ్బిడి రమేష్ నసురుల్లాబాద్ ఎస్సై లావణ్యకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు మిర్జాపూర్ గ్రామంలోని కిరాణా దుకాణాలలో అక్రమంగా మద్యం అమ్ము తున్నారు. దీని కారణంగా పాఠశాల విద్యార్థులు కూడా మద్యానికి బానిసలవుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. మద్యం కారణంగా, గ్రామంలో సంఘ వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. మద్యం అమ్మకందారులు అక్రమంగా మద్యం అమ్మడం వల్ల, విద్యావంతులైన యువకులు కూడా దుర్వ్యసనలకు బానిసలై విద్య, భవిష్యత్తు, డబ్బును వృధా చేసుకుంటున్నారన్నారు. గ్రామంలో మద్యం అమ్మకాలను నిరోధించాలని యువత తప్పుదారి పట్టకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పర్యటన

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని ఆరేపల్లి గ్రామంలో రైతులు ప్రవీణ్ దిలీప్ కుమార్ ల పంట భూములలో భూభారతి రెవిన్యూ సదస్సుల ద్వారా దరఖాస్తుల పరిష్కారానికి రెవిన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న విచారణను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఆయా రైతుల భూవిస్తీర్ణంలో తేడాలను సరి చేసేందుకు సమీప భూముల రైతులను కూడా పిలిపించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూభారతి చట్టంలో ఉన్న ముఖ్యమైన అంశాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన అనేది ఒక ముఖ్యమైన అంశమని అన్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడే లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని రాజంపేట మండల ంలో భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన 1642 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి భూభారతి చట్టం ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ జానకిని ఆదేశించారు.ఇందిరమ్మ గృహాలను నిర్మించుకునేందుకు ముందుగా ఐకెపి ద్వారా నిరుపేద లబ్ధిదారులకు రుణాలను ప్రభుత్వం కల్పిస్తుందని ఈ సౌకర్యాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. తలమడ్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ సందర్శించి లబ్ధిదారు బోయిన శ్యామల సుధాకర్ దంపతులతో మాట్లాడారు.





ఇంటి నిర్మాణానికి ఇసుక, మొరం ఎక్కడినుండి తీసుకొస్తున్నారని, ఎంత విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ వరకు పని పూర్తి ఐనా ఇంకా ఎందుకు తొందరగా పిల్లర్స్, స్లాబ్ వేసుకోవడం లేదని అడిగారు. బేస్మెంట్ వరకు పూర్తయిన పనులకు సోమవారం డబ్బులు ఖాతాలో పడతాయని అన్నారు. వెంటనే పిల్లర్స్, స్లాబ్ పని ప్రారంభించాలని సూచించారు. ఈ గ్రామంలో మంజూరైన అన్ని ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగిందని అలాగే మండలంలో ముగ్గు పోయకుండా పెండింగ్ లో ఉన్న అన్ని ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి పనులు ప్రారంభించాలని హౌసింగ్ ఏఈ రామును ఆదేశించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలకొరకు మండలంలో ఇసుక మరియు మొరం సమస్య లేకుండా చూడాలని తాసిల్దార్ జానకి, ఎంపీడీవో రఘురాం లను ఆదేశించారు. బేస్మెంట్ పూర్తయి చాలా రోజులైనా ఇంకా తర్వాత నిర్మాణాలు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని ప్రశ్నించి ఏమన్నా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా ఇంటి నిర్మాణానికి ముందుగా ఐకేపీ ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం రుణ సౌకర్యాన్ని కల్పించినందున ఈ అవకాశాన్ని ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ఉపయోగించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కామారెడ్డి ఆర్డీఓ జ్యోతి, హౌసింగ్ పిడి పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ తలమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు మండల ప్రజా పరిషత్ ప్రైమరీ స్కూల్లో ఆకస్మికంగా విజిట్ చేశారు. ముందుగా జడ్పీహెచ్ఎస్ లోని పదవ తరగతి గదిలో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారికి గణిత సమస్యలను పరిష్కరించేందుకు సూచనలు చేశారు. విద్యార్థులతోనే గణిత ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. తర్వాత 9వ తరగతి, 7వ తరగతి గదులలో విద్యార్థుల తో ఇంగ్లీష్ రీడింగ్ చేయించారు. ప్రభుత్వం ఉచితంగా యూనిఫామ్స్ ఇస్తున్నందున విద్యార్థులందరూ తప్పనిసరిగా ప్రతిరోజు యూనిఫామ్ వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థిని ఉట్ల ఉషశ్రీ ఫిజిక్స్ లో చూపిన ప్రతిభకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సికింద్రాబాద్ రోటరీ క్లబ్ వారు అందజేసిన 30 రీడింగ్ టేబుల్స్ ప్రారంభించారు. అనంతరం ప్రైమరీ స్కూల్ మరియు జడ్పీ స్కూల్ విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ప్లేటు పట్టి భోజనం వడ్డించుకుని వారితో నేలపై కూర్చుని ఆహారం భుజించి రుచి చూశారు. ప్రైమరీ స్కూల్ కిచెన్ షెడ్ సరిగా లేకపోవడంతో 50వేల రూపాయ లను మంజూరు చేస్తూ కిషన్ షెడ్ రిపేర్ చేయించుకోవాలని ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ ను ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు చెత్త ను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాల ని ఎంపీడీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీవో జ్యోతి, తాసిల్దార్ జానకి, డిప్యూటీ తాసిల్దార్ సంతోషి. మండల విద్యాధి కారి పూర్ణచందర్, జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ బిక్షపతి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కుచట్టాన్ని కఠినంగా అమలు చేయండి

**- బిజెపి నేతలు**

**సూర్య-బాన్సువాడరూరల్**

బాన్సువాడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకుఅనుగుణంగాలేవని,ప్రతి పాఠశాలలో విద్యాహక్కుచట్టంతప్పనిసరిగా అమలు అయ్యేలా చూడాలని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావునుబిజెపి నాయకులు కోరారు. శుక్రవారం విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి నాగేశ్వరావును కలిసి మాట్లాడారు. ఈ చట్టం కఠినంగా అములుఅయ్యేలా చర్యలుతీసుకోవలసిన బాధ్యత సంబంధిత విద్యాశాఖఅధికారులపై ఉందన్నారు.బాన్సువాడ పట్టణంలోప్రైవేటువిద్యాసంస్థలలో తప్పనిసరిగా విద్యాహక్కు చట్టాన్ని అమలుచేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించాలని కోరారు. విద్యా హక్కు చట్టంలో ఈనిబంధనఉందని,ఏపాఠశాలలో కూడా అమలు చేయడంలేదన్నారు. దీంతో పేద,మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రవేట్ పాఠశాల యజమానులు విద్య పేరుతో వ్యాపారం చేస్తున్న, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. పలు ప్రైవేటు పాఠశాలలో కనీస వసతులు లేవని, క్వాలిఫైడ్ లేని టీచర్లతో విద్యాబోధన గావిస్తున్నారన్నారు.ప్రైవేట్ పాఠశాలలో అధికఫీజులు వసూలుచేస్తున్నారని.పాఠ్యపుస్తకాల పేరుతో విపరీతమైన డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు.



నిబంధనలకు విరుద్ధంగా నడు స్తున్న పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్,బీజేపీ పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ తృప్తి ప్రసాద్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్లరాజు పాల్గొన్నారు

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**సూర్య బోధన్ రూరల్**



బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో శ్రీ అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలను గ్రామ స్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూల మాలలు వేసే నివాళులర్పించారు .స్వాతంత్రం కొరకు ఆయన ప్రాణాలను సైతం అర్పించిన విషయాన్ని గుర్తు చేశారు.అల్లూరి సీతారామరాజు చేసిన సాహసాలను కొనియాడారు.బ్రిటిష్ వారిని గడగడ లాడించిన మహా వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ విడిసీ చైర్మన్ మేడి రవి,గ్రామ పెద్దలు నారాయణరెడ్డి, ముజాఫర్, లింగం, గణేష్ చారి,రవి,లక్ష్మణ్,శంకర్,ఫక్రుద్దీన్,సాయిలు,గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**సూర్య వేల్పూర్**



వేల్పూరు మండలం పడగల్ గ్రామ ంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్య ంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిం ది.మండల అధ్యక్షుడు లాబిశెట్టి భానుచందర్ మాట్లాడుతూ ప్రజలు అందరూ ఆయుర్, ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని. వర్షాలు పడి రైతులకు పాడిపంటలు అభివృద్ధి చెందాలని గ్రామ దేవతలను వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు నోముల సతీష్, మండల క్యాషియర్ ఉత్తూరు గంగాధర్, గ్రామ సంఘ అధ్యక్షుడు ఉత్తూరు శ్రీనివాస్, ప్రవీణ్, రాజు, మనోహర్,శరత్,రాకేష్,శ్రీనివాస్,రాజయ్యా,శ్రీనివాస్,పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కే రోశయ్య జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్లో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కొనిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2009 నుండి 2010 సంవత్సరం వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, తదనంతరం కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల గవర్నర్ గా పనిచేయడమే కాకుండా చాలా పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా పనిచేసి తన రాజకీయ అనుభవంతో ప్రజలకు విశేష సేవ చేశారని ఆయన సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చందర్ నాయక్, విక్టర్, రవికుమార్, టిజిఓ సెక్రటరీ సాయి రెడ్డి, టిఎన్జీవో అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మరియు సభ్యులు, జిల్లా అధికారులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, కలెక్టరేట్ ఏవో సయ్యద్ మసూద్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశాలి మండల అధ్యక్షుడిగా పారిపల్లి సంతోష్ ఎన్నిక

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడుగా పారిపల్లి సంతోష్ ఎన్నికయ్యారు. శుక్రవారం లింగంపేట్ మండల పద్మశాలి నూతన కార్యవరాన్ని కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు సిరిగాద లక్ష్మీనర్సింలు,ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు దేవసాని పోశెట్టి ఆధ్వర్యంలో లింగంపేట్ మండల పద్మశాలి పెద్దలు,అన్ని గ్రామాల సభ్యుల కోరిక మేరకు మండల ఎన్నికలు నిర్వహించారు.మండల ప్రధాన కార్యదర్శిగా అన్నం ప్రభాకర్ మెంగారం, కోశాధికారిగా సాయిరి రాజేశ్వర్ శెట్పల్లి సంగారెడ్డి, ఉప అధ్యక్షుడిగా శివరాత్రి నారాయణ భవానిపేట్, ఉప కార్యదర్శిగా జక్కని బాబా,కార్యవర్గ సభ్యులుగా గుర్రపు నరేష్,బొల్లు లక్ష్మణ్,అంకం పెద్దరాజు, అవధూత సాయిలు,మధునాల రంజిత్, గంగుల రమేష్,కండపల్లి రమేష్, దూడం లక్ష్మణ్, గుర్రపు చంద్రకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తన్నీరు సంజీవులు పోతూరి పెంటయ్య,కండ్లపల్లి నారాయణ వివిధ గ్రామాలకు చెందిన పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని మోటూరి కీర్తి శ్రీ ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్టు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు. మోటూరి కీర్తిశ్రీ 2024 - 25 విద్యా సంవ త్సరంలో మోడల్ స్కూల్ లో పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 543 మార్కులు సాధించి మోడల్ స్కూల్ టాపర్ గా నిలిచిందని ఆయన తెలి పారు. శుక్రవారం వెలువడిన త్రిపుల్ ఐటీ ఫలితాల్లో ఈ విద్యార్థిని ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్టు ఆయన తెలిపారు.మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన మోటూరి కళాధర్ కూతురు మోటూరి కీర్తి శ్రీ త్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, ఉపాధ్యాయ బృందం, స్థానికులు విద్యార్థిని ని అభినందిస్తున్నారు.

## అంక్సాపూర్ పాఠశాలలో వనమహొత్సవం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ ఉన్నత పాఠశాల లోని వన మహొత్సవం సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు మొక్కలను నాటారు. మొక్కలను నాటడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు విత్తనాల కొరత రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

## - కల్తీ విత్తనాలు ఎరువుల అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఎరువులు, విత్తనాలు కొరత రాకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని, కల్తీ విత్తనాలు అమ్మకం, ఫెర్టిలైజర్స్ అధిక ధరలకు అమ్మే షాపులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ఎరువులు విత్తనాల, సరఫరా, కల్తీ విత్తనాలు, మందుల అక్రమ అమ్మకం జరుగకుండా తీసుకోవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వానాకాలం పంట సీజన్ లో రైతులకు పంపిణీ చేసేందుకు ఇప్పటికే జిల్లాకు 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, దాంతో పాటుగా మరో 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో అందుబాటులో ఇప్పటికే ఉందని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 25 వేల మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలోని రైతులకు సొసైటీల ద్వారా అందించగా మరో 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉందని అయినా యూరియా కొరతతో రైతులకు ఇబ్బంది పడుతున్నారనే సమాచారం రైతులను గందరగోళానికి గురి చేస్తుందని వ్యవసాయ అధికారులు మండలాల వారీగా రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉన్న యూరియాను ఉపయోగించి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. యూరియా అందుబాటులో ఉన్నదని సమాచారం రైతులకు అందించాలని అన్నారు. అలాగే గత సంవత్సరం ఈ సమయంలో ఎంత యూరియా రైతులకు అందించాము. ఇప్పుడు ఎంత అందించాము ఇంకా ఎంత అవసరం ఉంటదో నివేదిక అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు తరచు ఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసి పురుగుల మందులు మరియు విత్తనాలను అధిక ధరలకు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిర్దేశిత ధరకంటే అధిక ధరలకు విక్రయించే షాపులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాకు నిర్దేశించిన 2500 ఎకరాలలో పామాయిల్ తోటల పెంపకానికి వేగంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ



మరియు ఉద్యానవన అధికారులను ఆదేశించారు. సంవత్సరం పొడవునా పంట దిగుబడి వస్తూ రైతులకు అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటల పెంపకం పై అవగాహన కల్పించి 5 ఎకరాలకు పైన భూమిని కలిగి ఉన్న రైతులను మోటివేట్ చేసి ప్రతి మండలానికి 200 ఎకరాలను టార్గెట్ గా నిర్దేశించుకుని ఆయిల్ ఫామ్ తోటల పెంపకం లక్ష్యాన్ని వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ విక్టర్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, ఏసీపి నర్సింహా రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి, ఏడీఏలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ల ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రతి సంవత్సరము జూలై ఆరవ తేదీ నాడు ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆశీష్ సర్వన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశువుల నుండి మనుషులకు మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధులు జునోసిస్ అత్యంత ప్రమాదకరమైన ప్రాణాంతకమైనదిగా అలాగే రాబిస్ వ్యాధి పిచ్చి కుక్క కాటుకు వలన సంక్రమించే వైరస్ వ్యాధి



దీనికి చికిత్స లేదు మరణం తప్పదు కావున ఈ వ్యాధి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాక్సిన్ వేయించుకోవాలని కుక్కలకు మనుషులకు ముందస్తుగా ఎర్లీ రాబిస్ వ్యాక్సిన్ వేస్తే ఒక సంవత్సరం పాటు కుక్క కరిచిన ఈ వ్యాధి సంక్రమించదు అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జునోసిస్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెటర్నరీ అధికారులను అన్ని కుక్కలకు యాంటీ రాబిస్ టీకా వేయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖజెడి డాక్టర్ సంజయ్ కుమార్ డాక్టర్లు దేవేందర్ వినీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులు త్వరితగతిన

# పూర్తి చేయాలి? లేదంటే ఉద్యమిస్తాం!

### - మాజీ ఎమ్మెల్యే అరుణ తార డిమాండ్!

**సూర్య, పిట్లం**

పిట్లం మండల కేంద్రము లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం సెంటర్ లైటింగ్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, జుక్కల్ నియోజకవర్గంలోని మూడు ప్రధాన మండలాలైనా పిట్లం, బిచ్కుంద, మద్నూర్ మండలాలలో ఇదేవిధంగా సెంట్రల్ లైటింగ్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, రోడ్డు ఇరువైపులా దుకాణాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారి జనజీవనం స్తంభించిపోతుందని, సెంట్రల్ లైటింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేస్తే వారికి మేలు జరుగుతుందని ఆమె అన్నారు. సెంట్రల్ లైటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయకపోతే, రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున రాస్తారోకో ,ధర్నాలు బీజేపీ జుక్కల్ నియోజకవర్గం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాము , అశోక్ రాజ్ , రవి చంద్ర , పిట్లం మండల పార్టీ అధ్యక్షులు గుండా సాయిరెడ్డి , మాజీ అధ్యక్షులు అభినయ్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్, ఉపాధ్యక్షులు సాయి గౌడ, లాకావత్ గోపాల్ ,సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి,ధర్మారం శివాజీ పటేల్, మద్దెల నవీన్,విజయ భాస్కర్,కిష్ట శెట్కార్, పందరి రెడ్డి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

## ఆత్మకూరు పల్లె దావకానాలను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య, నాగిరెడ్డిపేట,**

మండలంలోని ఆత్మకూర్ పల్లె దావకానను మండల ఎంపీడీవో ప్రభాకర్ చారి శుక్రవారం పరిశీలించారు. అనంతరం గ్రామంలో చేపడుతున్న



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి ఆరోగ్య సిబ్బందితో,గ్రామ పంచాయతీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వానకాలం సందర్భంగా గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్ట లని తెలిపారు. గ్రామ ప్రజలు రోగాల బారినపడకుండా పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలన్నారు.శుక్రవారం డ్రై డే సందర్భంగా గ్రామంలో తిరిగి నీటి నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మురికి కాలువలు శుభ్రంగా ఉంచి ఈగలు దోమలు చేరకుండా బ్లీచింగ్ పౌడర్ ఎప్పటికప్పుడు చల్లించాలన్నారు.అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా తన పూర్తి చేయాలని పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి పలు సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహంలో వైద్య పరీక్షలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహంలో డాక్టర్ వీణ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు అనంతరం రక్త పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు కావలసిన మందులను ఇవ్వడం జరిగిందని అన్నారు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వర్షాకాలం సమీపించిన దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ప్రవీణ్ ల్యాబ్



టెక్నీషియన్ వేణు ఆరోగ్య కార్య కర్త రాధిక ఆశ వర్కర్లు ఇందిరా కవిత వినోద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన

**సూర్య రెంజల్**

మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని ఎస్సై



చంద్రమోహన్ సూచించారు. శుక్రవారం మండలంలోని కందకుర్తి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి వాటిపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. డ్రగ్స్ మహమ్మారి వల్ల ఎన్నో కుటుంబాలు వీధి పాలన పడుతున్నయన్నారు. నేటితరం యువతి, యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలని, వాటిని నిర్మూలన చేసేందుకై సమాచారాన్ని పోలీసు శాఖకు తెలిపినట్లయితే, వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు, జలసాలకు అలవాటు పడవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గంగాప్రసాద్, కానిస్టేబుల్ ఒడ్డన్న, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### -జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్

**సూర్య,లింగంపేట్**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ హాస్టల్ వార్డెన్ కు సూచించారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని మైనార్టీ



బాలుర స్కూల్,హాస్టల్ ను,నాగన్న మెట్ల బావిని సందర్శించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. హాస్టల్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని వార్డెన్ కు సూచించారు.అనంతరం మండల కేంద్రంలోని అయ్యపులి తండాలో ఆర్వోఎఫ్ఆర్ గ్రామ సభకు హాజరై తాండవ వాసుల తో మాట్లాడారు.తాండలో ఐదు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనప్పటికీ ఆన్లైన్లో నమోదు కాలేదని డీఆర్డీఓ పిడి సురేందర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించి ఆయన వారికి ఇండ్లు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. తండాలో నిర్మించుకున్న వ్యక్తిగత మేజిక్ సోక్ ను పిట్ ను తనిఖీ చేసారు. ఇంటింటికి 5 మొక్క పెట్టాలని తాండ వాసులకు సూచించారు.వీరి వెంట ఎంపీడీవో నరేష్,పంచాయతీ కార్యదర్శి, భాగ్యలక్ష్మి తాండ పెద్దలు అన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో మాక్ పోలింగ్

**సూర్య, నాగిరెడ్డిపేట్**

మండల కేంద్రంలోని కస్తూ ర్బా పాఠశాలలో మాక్ పోలి ంగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఓటింగ్ విధానం,





కౌంటింగ్పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ గీత పర్యవేక్షణలో మాక్పోలింగ్ నిర్వహి ంచారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలువురు విద్యార్థులు పోలింగ్ అధికారులుగా వ్యవహరించారని,మరి కొంతమంది విద్యార్థులు ఎన్నికల్లో పోటీ చేశారని ప్రిన్సిపల్ గీత తెలిపారు. స్కూల్ కెప్టెన్గా ప్రవంతి,వైస్ కెప్టెన్గా సంజన, ఫుడ్ కమిటీ చైర్మన్గా అశ్విత, హెల్త్ హైజినుగా భవ్యశ్రీ,స్కిన్ లీడర్గా నందినీ స్పోర్ట్స్ లీడర్గా జోష్నాను ఎన్నుకోవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ గీతా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొంది.

## త్రాగునీటి సరఫరా నిలిపివేసి నిరసన తెలిపిన కార్మికులు.

**సూర్య -బాన్సువాడ రూరల్**

బాన్సువాడ మండలం దేశాయిపేట్ గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామ ప్రజల దాహాన్ని తీర్చే త్రాగునీరు సరఫరాను శుక్రవారం నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ నిత్యం పారిశుద్ధపనులలో భాగంగా మురికి, చెత్తలో



పనిచేస్తూ, సేవలందిస్తున్నామన్నారు. కొన్ని నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇది ఇలా వుండగా సమయానికి త్రాగు నీళ్లు కుళాయిలద్వారా రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అధికారులు స్పందించి త్రాగునీరు సరఫరా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**- తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవిపి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో గల ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం వెంటనే కామారెడ్డి జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మౌలిక వస్తువులను కల్పించాలని జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్నటు వంటి ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి మౌలిక వసతులు లేక విద్యార్థులు ఆగమైపోతున్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు మరుగుదొడ్లు అందుబాటులో లేవు అలాగే కొన్ని పాఠశాలల్లో ప్రహరీ గోడ లేక పాములు అనేవి వస్తున్నాయి మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు నీళ్ల చారు పురుగుల అన్నం ఉడకని గుడ్లు పెట్టి విద్యార్థులను అవస్థలు పెడుతున్నారు వెనువెంటనే కామారెడ్డి జిల్లా కేంద్రం లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కలిగించాలి మధ్యాహ్న భోజనాన్ని



అన్ని రకాల మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి డిమాండ్ చేస్తూ ఇప్పటికి విద్యాశాఖ మంత్రిని నియమించని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుంది వెంటనే ఈ సమస్యల పైన చర్యలు తీసుకోవాలి లేనియెడల అసెంబ్లీ ముట్టడించే వరకు తెలంగాణ విద్యార్థి పరిషత్ ఊరుకోదని డిమాండ్ చేయడం జరుగుతుంది.

## దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు

**సూర్య మోర్తాడ్**



తెలంగాణ తొలి అమరుడు, సాయుధ పోరాట యోధుడు, దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా టి యు ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఫోటోకు పూలమాలవేసి, నివాళులర్పించి, ఆశయాలను కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి డి బాబురావు మాట్లాడుతూ నిజాం, నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారి విధానాలకు, వ్యతిరేకంగా పోరాడిన యోధుడని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి, స్ఫూర్తినిచ్చిన వారే మన దొడ్డి కొమరయ్య అని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం ఉద్యమ బాట పట్టారన్నారు. పన్నులు కట్టేది లేదని తిరుగుబాటు చేశారన్నారు. తిరుగుబాటును చూసిన దొరలు ఉద్యమాన్ని అణచడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు. కొమురయ్య బలిదానమే తెలంగాణ సాయుధ పోరాటానికి పురుడు పోసిందన్నారు. కొన్ని ప్రాంతాలకు దేశ్ ముఖ్ లు ఉంటూ ప్రజలను, రాచి రంపాన పెట్టిన దొరలను, వారి ఆధిపత్యాన్ని కూలదోషిన యోధుడు కొమురయ్య అని అన్నారు. నిజాం సర్కారును నేలమట్టం చేసిన చరిత్ర వారి సొంతమన్నారు. భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం, పోరాటం చేసిన మహాను భావుడు దొడ్డి కొమరయ్య అని తెలిపారు. అలాగే సీమాంధ్ర పాలనకు వ్యతిరేకంగా జనవరి 1969 ఉద్యమంలోనూ, మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ, తెలంగాణ సమాజానికి దొడ్డి కొమురయ్య స్ఫూర్తి దాయాకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శేఖర్, గౌరవ సలహాదారులు ఏం. రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన కార్యకర్తలు
## పట్టించుకోని నాయకులు

**సూర్య- నవీపేట్**




శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏఐసీ సీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే కార్యకర్తల బహిరం గ సమావేశానికి మండలంలో గల నాగేపూర్, కోస్లి, యంచ, నందిగాం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 12 మంది మహారాష్ట్ర చెందిన తుఫాన్ వాహనంలో బయలుదేరారు. వీరు బయలుదేరిన వాహనం ప్రమాదానికి గురైంది. ఇందల్వాయి సదాశివనగర్ మధ్యలో డ్రైవర్ అజాగ్రత్త వల్ల లారీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరి కి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇంత జరిగినప్పటికీ మండల నాయకులు ప్రమాదానికి గురైన వారిని పట్టించుకో కుండా పక్కనుండే వెళ్లారు కానీ ప్రమాదంలో మీకు ఏమైనా దెబ్బలు తగిలాయ అని పలకరించకపోవడంతో జరగరానిది జరిగి ఉంటే మా పరిస్థితి ఏంటని మా ప్రాణాలు అంటే మీకు లెక్క లేదా అని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీటింగ్ చేరుకోవడానికైనా తిరిగి ఇంటికి రావడానికైన కనీసం ఎలా వెళ్తారని వేరే వాహనం కూడా వారికి ఏర్పాటు చేయకుండా మంచి చెడ్డలను తెలుసుకోకుండా పక్కనుండే హైదరాబాద్ వెళ్లిపోయారని కార్యకర్తలు వాపోతున్నారు. తిరిగి అదే వాహనంలో మండలానికి చేరుకున్నట్లు తెలిపారు.

### ఎల్లారెడ్డి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా
## గాదే తిరుపతి. జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా గాదె తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వీకేవి ఫంక్షన్ హాల్ లో ఎల్లారెడ్డి పట్టణ పరిధితోపాటు 31 గ్రామాలకు చెందిన మున్నూరు కాపు సంఘం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గాదె తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘానికి సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు నక్కగంగాధర్, మాజీ ఉపసర్పంచ్, గాదె సత్తయ్య, నునుగొండ శ్రీనివాస్, పప్పు రవీందర్, పప్పు రమేష్, సభ్యులు నాయిని సాయిరాం, నాగం సాయిబాబా, గోపికృష్ణ, ,పేశెట్టి రవీందర్, కిష్టయ్య, మామిడి కిషన్, లింగం, పటేల్ లక్ష్మణ్, పోశెట్టి వెంకన్న, పటేల్ సాయిలు, మండు అంజన్న, పోతాపల్లి శ్రీనివాస్, రవి, పరంధాములు, ఆకుల భాగయ్య, గాదె గంగారం , మల్లొడ్డి కృష్ణ, పోలీస్ నాగరాజు, పడమటి దయాకర్, పంతులు రామచందర్, గ్రామాల మున్నూరు కాపు కుల సభ్యులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాం

**సూర్య- బిక్కనూర్**



రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ చెప్పారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన బహిరంగ సభకు ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు. అంతకుముందు వారు మాట్లాడుతూ గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవగాహన కల్పించేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని, బహిరంగ సభకు పట్టణం నుండి పెద్ద సంఖ్యలో హైదరాబాద్ తరలి వెళ్లినట్లు వారు చెప్పారు. బహిరంగ సభకు తరలిన వారిలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, సొసైటీ చైర్మన్ గంగాల బూమయ్య, మాజీ ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లూరి సిద్దరాములు, సీనియర్ నాయకులు నీల ఆంజనేయులు,నర్మల రామచంద్రం,ముచర్ల రాంరెడ్డి, జనార్ధన్ రెడ్డి,మద్దూరి రవి యువజన కాంగ్రెస్ సభ్యులు ధ్యాగల కిరణ్, కర్నాల శ్రీను, బోయిని శేఖర్ ఉన్నారు

## మానవత్వం చాటిన ఏఎస్ఐ

**సూర్య ఇందూర్**



నగరంలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఏఎస్సై మానవత్వాన్ని చాటుకున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం కోర్టు సర్కిల్ వద్ద ఒక వృద్ధురాలు ఫిట్స్ వచ్చి రోడ్డుపై పడిపోగా అక్కడే ఉన్న ఏఎస్సై శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి వృద్ధురాలికి సపర్యలు చేశాడు. అనంతరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మానవత్వం చాటుకున్న శ్రీనివాస్ రెడ్డిని ట్రాఫిక్? ఏసీపీ మస్తాన్?అలీ, ఇన్?స్పెక్టర్? ప్రసాద్? అభినందించారు.

### ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కే.రోశయ్య జయంతి వేడుకలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలను జరిపారు. రోశయ్య చిత్రపటానికి కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. , అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, DYSO PAVAN KUMAR, ఇతర అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

**సూర్య ఇందూర్**



జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఇతర అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, బీసీ కుల సంఘాల నాయకులు వర్ధంతి వేడుకలో పాల్గొన్నారు.

### త్రిబుల్ ఐటీ కి ఎంపికైన ఐదుగురు
## ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ విద్యార్థినీలు


**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్ కు చెందిన ఐదుగురు విద్యార్థినిలు త్రిబుల్ ఐటీ కి ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ తోట గాంధీ శుక్రవారం తెలిపారు.ట్రిపుల్ ఐ టి ప్రకటించిన జాబితాలో మోడల్స్ స్కూలుకు చెందిన , పింకీభాయి,మానస, అంజలి, అక్షర, పావని లు త్రిబుల్ ఐటీ కి ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థిని ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల విద్యార్థినీలను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## హైదరాబాద్ బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బయలుదేరారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం శుక్రవారం ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్నందున ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశాల మేరకు వారు హైదరాబాద్ కు బయలుదేరారు.హైదరాబాద్ బయలుదేరిన వారు మండల సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య,మనిగిరి నాగరాజు, సాయికుమార్,భాస్కర్ గౌడ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ నాయకులు సాయిరాం యాదవ్,సుప్పాల రాజు,బైరయ్య, శేఖర్,జనార్దన్ గౌడ్,కొల్లగారి రాజు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని భట్టాపూర్ గ్రామంలో కూతురు ఆశన్నకు చెందిన గేదె నిండు గర్భంతో దాదాపు 80 వేల రూపాయలు విలువ చేసే గేదె విద్యుత్ షాక్ తో ఈరోజు మృతి చెందడం జరిగినది. ఆశన్న గారి సమాచారం మేరకు వెటర్నరీ ఎల్ ఎస్ ఏ నరేందర్, విద్యుత్ ట్రాన్స్కో లైన్మెన్ లతో కలిసి పంచనామా చేశారు. విద్యుత్ షాక్ తో గురి అయిన గేదెను చూసి కుటుంబ సభ్యులు కన్నీరు కార్చుతూ ఇంకొక పది రోజుల్లో గేదె డెలివరీ అయ్యేదని విలపించారు.